ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.10.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూకాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఈ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. ఈ మధ్యాహ్నం కల్లా ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.
2. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, మరమ్మతుల కోసం 11 వేల 713 కోట్ల రూపాయలకు పైగా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు.
3. ఈ రోజు వైమానిక దళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైమానిక దళానికి శుభాకాంక్షలు తెలిపారు.
4. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూ ఢిల్లీలో 2022 సంవత్సరానికి గాను 70వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రదానం చేస్తారు.

…………………………………………

**MANDAVIYA DIPA RETIREMENT**

జిమ్నాస్టిక్ పోటీల నుండి అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించిన భారత జిమ్నాస్ట్ దీపా కర్మాకర్కు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా శుభాకాంక్షలు తెలిపారు. దీపా ప్రతిభ లక్షలాది మంది యువతను, ముఖ్యంగా దేశంలోని

బాలికలు క్రీడలను కొనసాగించేలా ప్రోత్సహించిదని మాండవీయా సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. దీపా సాధించిన విజయాలు ప్రపంచ వేదికపై దేశం గర్వపడేలా చేసిందన్నారు.

.... NSD

**MUIZZU - TAJ MAHAL VISIT**

మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, ఆయన సతీమణి సాజిదా మహమ్మద్ ఈరోజు తాజ్ మహల్ను సందర్శించనున్నారు. ఆగ్రా విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత ముయిజ్జు, ఆయన సతీమణికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరపున రాష్ట్ర మంత్రి యోగేంద్ర ఉపాధ్యాయ్ స్వాగతం పలుకుతారు. ఈరోజు ముంబైలో కూడా మాల్దీవుల అధ్యక్షుడు పర్యటిస్తారు. రేపు బెంగళూరు సందర్శించి గురువారం మాలేకి తిరిగి వెళతారు.

.... NSD

**PM- AIR FORCE DAY**

ఈ రోజు వైమానిక దళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైమానిక దళానికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని కాపాడటంలో వైమానిక దళం ధైర్యం, వృత్తి నైపుణ్యం ప్రశంసనీయమని మోదీ తన సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అత్యంత శక్తివంతమైన దళంగా ఆవిర్భవించిన భారత వైమానిక దళం గురించి తెలియజెప్పే వీడియోను కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు.

.... NSD

**COUNTING 1110**

జమ్మూకాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఈ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. ఈ మధ్యాహ్నం కల్లా ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్ లో మొత్తం 873 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. జమ్మూ కాశ్మీర్ లో 90 నియోజకవర్గాలకు సెప్టెంబర్ 18, 25 తేదీల్లోను ఈ నెల ఒకటవ తేదీన 3 దశల్లో పోలింగ్

జరిగింది. బుద్గాం, గందర్బా స్థానాల్లో మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముందంజలో ఉన్నారు. తూర్పు అనంత్ నాగ్ నుండి నేషనల్ కాన్ఫరెన్స్ కు చెందిన రియాజ్ అహ్మద్ ఖాన్ ముందంజలో ఉన్నారు. హంద్ వారా లో జమ్మూ, కాశ్మీర్ పీపుల్స్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సజ్జద్ గనీలోనే - ముందంజలో ఉన్నారు. కుల్గామ్లో సీపీఐ(ఎం)కి చెందిన మహ్మద్ యూసుఫ్ తరిగామి ఆధిక్యంలో ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత గులాం మహ్మద్ మిర్ డూరు స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్కు చెందిన డాక్టర్ బషీర్ అహ్మద్ వీరీ అనంత్నాగ్ జిల్లాలోని బిజ్బెహ్రా స్థానంలో పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ పై ఆధిక్యంలో ఉన్నారు. ఉధంపూర్లోని చెనాని నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి బల్వంత్ సింగ్ మంకోటియా ఆధిక్యంలో ఉన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంలో, మొత్తం 90 స్థానాలకు ట్రెండ్లు అందుబాటులో ఉన్నాయి, జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 38 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

భారతీయ జనతా పార్టీ 28 స్థానాల్లో , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 8 స్థానాలు, జమ్మూ & కాశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ 5 స్థానాల్లో, జమ్మూ & కాశ్మీర్ పీపుల్ కాన్ఫరెన్స్ 2 స్థానాల్లో, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) 1 స్థానంలో, ఇండిపెండెట్లు 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.

కాగా హర్యానాలో 22 జిల్లాల్లో 90 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీకి ఈ నెల 5న పోలింగ్ జరిగింది. ఈ రోజు జరిగే ఓట్ల లెక్కింపులో 1031 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

బీజేపీ నేత, ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ - లద్వా స్థానం నుంచి ఆధిక్యంలో ఉన్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా - రోహ్తక్లోని - గర్హి సంప్లా కిలోయి స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు. పల్వాల్లోని హథిన్ స్థానంలో బీజేపీ అభ్యర్థి మనోజ్ కుమార్ ముందంజలో ఉన్నారు. సోనీ పట్ స్థానం నుండి నిఖిల్ మదన్ ముందంజలో ఉన్నారు. బల్లభ్ ఘర్ స్థానంలో హర్యాణ మంత్రి మూల్చంద్ శర్మ ముందంజలో ఉన్నారు .గనౌర్

స్థానంలో స్వతంత్ర అభ్యర్థి దేవేందర్ కద్యాన్ ముందంజలో ఉన్నారు.

.... NSD

**FLASH-1**

జమ్మూ  కాశ్మీర్ లో మొదటి ఎన్నికల ఫలితం బిజెపికి దక్కింది. బషోలి స్థానం లో బిజెపి అభ్యర్థి దర్శన్ కుమార్   విజయం సాధించారు.

.... NSD

**TELANGANA CM-INFRA PROJECTS**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, మరమ్మతుల కోసం 11 వేల 713 కోట్ల రూపాయలకు పైగా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. అమృత్ 2.0 కింద హైదరాబాద్ సమగ్ర మురుగునీటి మాస్టర్ ప్లాన్ (CSMP)ని చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్ట్ గా పరిగణించాలని కూడా  కేంద్రాన్ని కోరారు. కేంద్రం, రాష్ట్రం మధ్య 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్ ప్రాతిపదికన మెట్రోరైలు 2వ దశ ప్రాజెక్టును చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. రేవంత్  రెడ్డి నిన్న ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి, భారీ వర్షాల కారణంగా 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకు పైగా పశువులు, మరణించాయని తెలియజేశారు. 4 లక్షల 16 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లిందని వివరించారు. ఇప్పటికే కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించి పంటలు, ఇతర నష్టాలను లెక్కించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ను కూడా కలుసుకున్నారు.

**CHENNAI  IAF**

ఈరోజు తంబారం లోని ఇండియన్ ఎయిర్ ఫోర్ట్ స్టేషన్లో భారత వైమానిక దళం 92 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది.చెన్నైలో జరుగుతున్న మొట్టమొదటి అతి పెద్ద

కార్యక్రమం ఇది. ఈ ఈ కార్యక్రమానికి చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఏర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కాగా తంబారం ఎయిర్ ఫోర్స్ స్టేషన్లో పైలెట్లకు శిక్షణ అందిస్తారు. బ్రిటిష్ కాలంలో మెడ్రాస్ రెసిడెన్సిలో రాయల్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ గా తంబారం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ప్రారంభమైంది.

.... NSD

## NATIONAL FILM AWARDS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూ ఢిల్లీలో 2022 సంవత్సరానికి గాను 70వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా సినీ రంగంలో అత్యుత్తమ సేవలు అందించిన ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించనున్నారు. 2022 సంవత్సరానికి 70వ జాతీయ చలనచిత్ర అవార్డులు ఫిల్మ్ మేకింగ్, స్టోరీ టెల్లింగ్, యాక్టింగ్లో విశిష్ట ప్రతిభ కనబరచిన వారికి ప్రదానం చేస్తారు. కన్నడ చిత్రం కాంతారాలో అద్భుతమైన నటన ప్రదర్శించిన రిషబ్ శెట్టి ఉత్తమ నటుడు అవార్డును అందుకోనున్నారు.మళయాళ చిత్రం 'ఆట్టంకు' ఉత్తమ చిత్రం అవార్డు లభించింది. తమిళ చిత్రం "తిరుచిత్రంబలం" లో నటించిన నిత్యా మీనన్కు, గుజరాతీ చిత్రం కచ్ ఎక్స్ప్రెస్ లో నటించిన మానసి పరేఖ్కు ఉత్తమ నటి అవార్డును అందజేయనున్నారు. KGF 2, బ్రహ్మాస్త్ర, అపరాజితో సహా అనేక ప్రముఖ చిత్రాలకు కూడా అవార్డులు లభించాయి.

.... NSD

## ICC WOMEN CRICKET

ఐసిసి మహిళల టీ20 ప్రపంచకప్లో భాగంగా ఈరోజు సాయంత్రం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని షార్జా క్రికెట్ స్టేడియంలో గ్రూప్-ఎ మ్యాచ్లో ఆస్ట్రేలియా న్యూజిలాండ్తో ఆడుతుంది. భారత కాలమాన ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్లో ఇరు జట్లు తమ ప్రారంభ మ్యాచ్లలో గెలిచాయి. అంతకుముందు షార్జా వేదికగా నిన్న జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. ఏకపక్షంగా జరిగిన

మ్యాచ్లో దక్షిణాఫ్రికా నిర్ణీత ఇరవై ఓవర్లలో 124 పరుగులు మాత్రమే చేయగలిగింది.

.... NSD

**SHUKLA :: HK MP-I 08.10.2024**

**MUIZZU - TAJ MAHAL VISIT**

Maldives' President Mohamed Muizzu and First Lady Sajidha Mohamed are scheduled to visit Taj Mahal today.

Akashwani correspondent reports that upon his arrival at the Agra airport, Mr Muizzu and his wife will be welcomed by state minister Yogendra Updhyay on behalf of Chief Minister Yogi Adityanath. Superintending Archaeologist, Agra Circle, Raj Kumar Patel informed that Taj Mahal will be closed for two hours for the general public during his visit.

Maldivian president is also scheduled to visit Mumbai today and Bengaluru tomorrow before returning to Male on Thursday.

**OM AWASTHI/LUCKNOW/MAIL/0741**

**SHUKLA MP-II 08-10-2024**

**MANDAVIYA DIPA RETIREMENT**

Union Minister of Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has extended his best wishes to Indian gymnast Dipa Karmakar, who announced her official retirement from professional competition yesterday. In a social media post, Mr Mandaviya said that Dipa's talent has inspired millions of youth, especially our daughters, to pursue sports. He further said that Dipa's achievements have not only made the country proud on the world stage, but have also given millions of Indians moments of pride and honour.

Earlier, Dipa shared on her social media about her decision to retire from competitive gymnastics after much thought and reflection. She said, it was not an easy decision, but it feels like the right time.

**CHIRAG/NET/0734**

**PKM DP-I**

**08.10.2024**

**PM- AIR FORCE DAY**

Prime Minister Narendra Modi has extended his greetings to the Indian Air Force on the occasion of Air Force Day. In a social media post, Mr Modi said, the Air Force is admired for their courage and

professionalism and their role in protecting the nation is extremely commendable. The Prime Minister also shared a video highlighting the success of the Indian Air Force and how it has become one of the most powerful forces in the 21st century.

**BHANU/ANAND/1018HRS**

**TAPOJA/SWATI** **ELECTION POOL**

**08.10.2024**

**COUNTING 1110**

The counting of votes is underway for assembly elections in Jammu and Kashmir and Haryana. The counting commenced at 8 this morning and results are expected to start coming around noon.

In **Jammu and Kashmir**, the fate of 873 candidates is being decided in today's counting. 28 counting centres have been set up across the Union Territory. Polling for 90 constituencies in Jammu and Kashmir was held in three phases on 18th and 25th of September and 1st of this month.

Former Chief Minister and National conference leader Omar Abdullah is leading from both Budgam and Ganderbal seats. Riyaz Ahmed Khan of National Conference is ahead from Anantnag East. Sajjad Gani Lone of J&K People's Congress is leading in Handwara. Mohammed Yousuf Tarigami of CPI(M) is ahead in Kulgam. Senior Congress leader Gulam Mohammad Mir is leading from Dooru seat. Dr. Bashir Ahmad Veeri of National Conference is leading from Bijbehra seat of Anantnag district against Iltija Mufti, daughter of PDP chief Mehbooba Mufti. BJP candidate Balwant Singh Mankotia is leading from the Chenani constituency of Udhampur.

In the Union Territory, trends are available for all 90 seats,
Jammu and Kashmir National Conference is leading in **38**
Bharatiya Janata Party in **28**
Indian National Congress **8**
Jammu & Kashmir Peoples Democratic Party **5**
Jammu & Kashmir People Conference **2**
Communist Party of India (Marxist) **1**
Independents **in 8**

In **Haryana**, 90 counting centres have been set up across 22 districts. Polling for 90-member Haryana assembly took place on 5th of October. Today's result is deciding the fate of 1031 candidates.

BJP leader and Chief Minister Nayab Singh Saini is leading from Ladwa Seat. Congress leader and Former Chief Minister Bhupinder Singh Hooda leading from Garhi Sampla Kiloi Seat in Rohtak. Manoj Kumar of BJP leading in Hathin Seat in Palwal. BJP's Nikhil Madan is leading from Sonipat seat. Haryana Minister Mool Chand Sharma leading in Ballabhgarh. Independent candidate Devender Kadyan is leading in Ganaur seat. Wrestler Vinesh Phogat is ahead in Julana.

In the state, trends are available for all 90 seats,
BJP is leading in **49**
Congress in **35**
Indian National Lok Dal **in 1**
Bahujan Samaj Party **1**
Independents in **4**

**SWATI/1110**

**TAPOJA ELECTION POOL 08.10.2024**
**FLASH-1**
**News Just in;**

In **Jammu and Kashmir**, the first result has gone in favour of BJP. Party candidate Darshan Kumar has won from Basholi seat.

**SHUKLA :: HK MP-I 08.10.2024**
**TELANGANA CM-INFRA PROJECTS**

Telangana Chief Minister A Revanth Reddy has urged the Centre to release over 11 thousand 713 crore rupees for restoration and repairs of damaged infrastructure due to recent heavy rains and floods in the state. He also urged the centre to include Hyderabad’s Comprehensive Sewerage Master Plan (CSMP) under AMRUT 2.0 or consider it as a special project. He further requested the centre to undertake the Metro Rail Phase 2 project on a 50:50 joint venture basis between the Centre and State. Mr Reddy called on union Home Minister Amit Shah in Delhi yesterday and informed that 37 people had lost their lives, more than one lakh cattle and other domestic animals died during heavy rains. Crops have been damaged in over 4 lakh 16 thousand acres besides huge damage to infrastructure. A Central team already visited the state and enumerated the crop and other

losses.

The Chief Minister also called on Union Housing and Urban Affairs Minister, Manohar Lal Khattar and requested for inclusion of Comprehensive Sewerage Master Plan (CSMP) of Hyderabad under AMRUT 2.0. He also informed that Hyderabad city is still operating with an outdated sewerage system, which is inadequate for present needs. The proposed CSMP, covering Hyderabad and 27 nearby municipalities spanning over 7444 kilometres has been estimated to cost over 17 thousand crore rupees.

The Chief Minister also urged the Centre to take up the Hyderabad Metro Rail Phase 2, totalling over 76 kilometres on 50:50 joint venture between the Centre and state. The estimated cost of the expansion is over 24 thousand crore rupees.

**MS LAKSHMI/ HYDERABAD/MAIL/0720**

**SHUKLA MP-I 08.10.2024**

**NATIONAL FILM AWARDS**

President Droupadi Murmu will confer the 70th National Film Awards for the year 2022 in New Delhi today. On the occasion, legendary Actor Mithun Chakraborty will be honoured with Dadasaheb Phalke Award, the highest recognition in the field of Cinema. More from our correspondent:

**[V/C PALLAVI-ENG/HIN (IN MAIL)]**

***70th National Film Awards for the year 2022 will be conferred in various categories to celebrate the excellence in filmmaking, storytelling and acting. Rishab Shetty will receive the best actor award for his stupendous performance in the Kannada film Kantara. The Best Actress award will be given to Nithya Menen for the Tamil film Thiruchitrambalam and Manasi Parekh for the Gujarati film Kutch Express. The award for Best Book on Cinema will be conferred to Kishore Kumar: The Ultimate Biography authored by Anirudha Bhattacharjee and Parthiv Dhar. Several notable films including KGF 2, Brahmastra and Aparajito will also be recognized for their contributions. The Best Feature Film will be given to the Malayalam film Aattam, while Ayena will be recognized as the Best Non-Feature Film. In the music category, Arijit Singh will be given the Best Male Playback Singer***

***award, and Bombay Jayashri will receive the Best Female Playback Singer award. PALLAVI PARMAR, AKASHVANI NEWS, DELHI.***

**<><>PALLAVI/0313 HRS**

**SHUKLA MP-II 08-10-2024**

**ICC WOMEN CRICKET**

In the ICC Womens T20 World Cup, Australia will face New Zealand in the Group A match at Sharjah Cricket Stadium in United Arab Emirates this evening. The match will start at 7:30 PM IST. Both the teams had won their opening matches at the tournament and so they will try to continue their winning streak.

Earlier, England defeated South Africa by 7 wickets in the match played yesterday at Sharjah. In a one-sided encounter, South Africa managed to score only 124 runs in stipulated twenty overs. Skipper Laura Wolvaardt scored highest 42 runs. In response to this, England crossed the required run with four balls remaining and with seven wickets in-hand. Sophie Ecclestone of England got Player of the Match award for her economic bowling figures.

**CHIRAG/NET/0445**

**SHUKLA :: HK MP-I 08.10.2024**

**CHENNAI-IAF ANNIVERSARY**

The Indian Airforce will be celebrating its 92nd anniversary at the Indian Airforce Station Tambaram today. This is for the first time that the grand event is happening at Chennai. The day will be marked with a flypast and a parade. Chief of the Air Staff Air Chief Marshal Amar Preet Singh will be the Chief guest for the day. The Airforce Station Tambaram is involved in training pilots as qualified flying instructors and Mechanical Training Institute for Airmen. It was started as Royal Airforce Station in the Madras Presidency during the British regime.

**JOY/CHENNAI /MAIL/0728**